క్లుప్తంగా

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

కనగల్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆదివారం మండల కేంద్రంలో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫౌండేషన్ చైర్మన్ శివలీల, సింగం రవి, కదారి వంశీ, పద్మ, రామలింగమ్మ, జోతమ్మ, రవీందర్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో కట్టంగూర్ వాసి ప్రతిభ



సర్టిఫికెట్ అందుకుంటున్న సోములుగౌడ్

కట్టంగూర్ : మండల కేంద్రానికి చెందిన కరాటే మాస్టర్ అంతటి సోములుగౌడ్ అంతర్జాతీయ జపాన్ బ్లాక్ బెల్ట్ మూడో డిగ్రీ సర్టిఫికెట్ పొందారు. ఛత్తీస్‌ఘడ్‌లోని రాయపూర్‌లో ఈ నెల 16 నుంచి 18 వరకు జపాన్ కరాటే అసోయేషన్ ఇండియా 16వ నేషనల్ మాన్సూన్ ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ తరగతుల్లో అంతటి సోములుగౌడ్ పాల్గొని ప్రతిభ కనబరిచారు. జపాన్ బ్లాక్ బెల్ట్ మూడో డిగ్రీ సర్టిఫికెట్, ఇన్‌స్ట్రక్టర్ లైసెన్సు, జపాన్ మెంబర్‌షిప్ కార్డులను సోములుగౌడ్ జపాన్ మాస్టర్ షిహన్ టకుయా టనియామా చేతులమీదుగా అందుకున్నారు.

స్నేహితుడికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న స్నేహితులు

శాలిగౌరారం: మండలంలోని శాలిలింగోటం గ్రామానికి చెందిన బండారు రమేశ్ ఇటీవల మెదడు సంబంధిత వ్యాధితో అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో కుటుంబీకులు హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స చేయించారు. పూర్తిస్థాయి వైద్యం కోసం ఆర్థికంగా బాధపడుతున్న రమేశ్ పరిస్థితిని తెలుసుకున్న 2000–01 ఎస్సెస్సీ బ్యాచ్ స్నేహితులు ఆదివారం రమేశ్‌ను ఇంటివద్ద పరామర్శించి రూ.35 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో పొన్నాల కర్ణాకర్, దండేపల్లి శ్యామ్‌సుందర్ రెడ్డి, ఎస్‌కె గౌస్, నిమ్మనగోటి సత్యం, లోడె రమేశ్, గుడె వెంకన్న, భాగ్యలక్ష్మి, శోభ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కోదండరామ్‌ను కలిసిన డ్యాబ్ ప్రతినిధులు



కోదండరామ్‌తో డ్యాబ్ ప్రతినిధులు

నల్లగొండ టూటౌన్: ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొఫెసర్ కోదండరామ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం డ్యాబ్ ప్రతినిధులు పానుగోటి చొక్కారావు, కోశాధికారి పరమేష్ కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి నేతృత్వం వహించిన ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం రావడం సంతోషకరమని వారు పేర్కొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న కోడి శ్రీనివాసులు

చండూరు : చేనేత పరిరక్షణ సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరులోని పద్మావతి కాలనీలో చండూరు చేనేత పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో గాంధీజీ ఫౌండేషన్ సహకారంతో ఆదివారం చేనేత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత చిలుకూరి ధనుంజయను సన్మానించారు. కౌన్సిలర్ గుంటి వెంకటేశం, దోటి వెంకటేశ్ యాదవ్, పులిపాటి ప్రసన్న, శ్రీను, వేణు, చేనేత పరిరక్షణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, కృష్ణ, శ్రీనివాసులు, విజయ్, వెంకన్న, నరేష్, గోపయ్య, మల్లేష్, రాఘవేంద్ర, నగేష్, సురేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు

చండూరు : వర్షాలు కురవాలని కోరుతూ మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఆదివారం మహిళలు బోనాలతో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు కురిసి, పాడి, పంటలు విరివిగా పండాలని మహిళలు దేవతలను మొక్కుకున్నారు.

ధాత్రినగర్ కాలనీలో పాముల బెడద



రాత్రి వేళ రోడ్డు పైకి వచ్చిన పాములు



ఇంటి గేటుపైకి ఎక్కిన పాము



గడ్డి మందు పిచికారీ చేస్తున్న కాలనీవాసులు

- భయాందోళనలో జనం
- సమస్యను పరిష్కరించాలని వేడుకోలు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ధాత్రినగర్ కాలనీలో ఇటీవల పాముల బెడద అధికమైంది. దీంతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. వారం రోజులుగా పాములు రాత్రి, పగలు అనే తేడా లేకుండా కాలనీలో విపరీతంగా సంచరిస్తున్నాయి. పాములు ఇళ్లలోకి కూడా ప్రవేశిస్తుండడంతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. పాముల బెడద అధికంగా ఉండడంతో అవి కనిపిస్తే చాలు స్థానికులు కట్టెలతో కొట్టి చంపేస్తున్నారు.

చెత్తాచెదారం అధికం కావడంతో..

కాలనీలో చెత్తాచెదారం, కంపచెట్లు అధికం కావడంతో పాములు అధికమయ్యాయని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఇటీవల స్థానికులు పెట్రోల్ పంప్ తెప్పించి కాలనీ అంతటా గడ్డి మందు పిచికారి చేయించారు. కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారం వెంటనే తొలగించాలని ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. అదేవిధంగా పాముల బెడద నుంచి తమకు రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు.

సొంత ఖర్చులతో చెట్లను తొలగిస్తున్నాం



కాలనీలోని ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ ప్లాట్లలో చెత్తాచెదారంతోపాటు, చెట్లు విపరీతంగా పెరిగాయి. దీంతో రాత్రి వేళల్లో పాములు, తేళ్లు సంచరిస్తున్నాయి. కాలనీవాసులంతా కలిసి సొంత ఖర్చులతో చెట్లను తొలగిస్తున్నాం. పెట్రోల్ పంప్‌తో గడ్డి మందు పిచికారీ చేయిస్తున్నాం.

–జెర్రిపోతుల శ్రీరామ్, కాలనీ అధ్యక్షుడు

ఎక్కడ చూసినా చెట్లు పెరిగాయి



రోడ్లపై పాములు కనిపిస్తుండడంతో మహిళలు, చిన్నారులు భయంతో పరుగులు తీస్తున్నారు. రాత్రి వేళల్లో బయటకు రావాలంటే భయపడుతున్నారు. కాలనీలో ఎక్కడ చూసినా చెట్లు పెరిగాయి. మున్సిపల్ అధికారులు స్పందించి చెత్త, చెట్లను తొలగించాలి. రాత్రి సమయంలో లైట్లు లేక రోడ్లు చీకటిగా ఉంటున్నాయి. అన్ని స్తంభాలకు వీధి లైట్లను బిగించాలి.

–ఎం.గోవర్ధన్, ధాత్రినగర్

ఓటు హక్కు వినియోగించుకున్న పద్మశాలీలు



ఓట్లు వేస్తున్న పద్మశాలీలు

నల్లగొండ టూటౌన్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బూర మల్లేశం, వల్లకాటి రాజ్‌కుమార్ పోటీ పడుతున్నారు. కాగా జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంఘం నాయకులు ఆదివారం ఎస్‌పీటీ మార్కెట్‌లోని పోపా కార్యాలయంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. చేనేత పవర్‌లూమ్ కార్మికులు కూడా ఓట్లు వేశారు. ప్రొసీడింగ్ ఆఫీసర్‌గా పున్న రవీందర్, పోలింగ్ ఆఫీసర్‌గా జెల్ల పుల్లయ్య వ్యవహరించారు. కార్యక్రమంలో పున్న కుమారస్వామి, దుడుకు లక్ష్మీనారాయణ, గంజి రాజేందర్, రాంప్రసాద్, మత్స్యగిరి, శ్రీనివాస్, ప్రకాశ్, విశ్వం తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా బాలుడు మృతి



మృతి చెందిన ఆకాష్

మునుగోడు: తన కొడుకు మృతి పట్ల అనుమానం వ్యక్తంచేస్తూ మునుగోడు పోలీసులకు ఓ తల్లి ఫిర్యాదు చేసిన సంఘటన ఆదివారం మునుగోడులో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మునుగోడు మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన బోయపల్లి యాదగిరి–సరిత దంపతుల కుమారుడు ఆకాష్(5) బుధవారం మృతి చెందాడు. తన కుమారుడి మృతి పట్ల తనకు అనుమానం ఉందని సరిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. భార్యాభర్తల మధ్య కలహాలు ఉండడంతో ఇరువురు ఆరు నెలలుగా వేర్వేరుగా జీవిస్తున్నారు. వారి కుమారుడు ఆకాష్ తండ్రి వద్దనే ఉంటున్నాడు. ఏమైందో ఏమోగానీ ఆకాష్ తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో తండ్రి హుటాహుటిన నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకురాగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన తల్లితోపాటు ఆమె కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకున్నారు. బాలుడి మృతి పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ సరిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

మూలనపడ్డ చెత్త సేకరణ రిక్షాలు





కేతేపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో వృథాగా పడిఉన్న చెత్త సేకరణ రిక్షాలు

కేతేపల్లి: గ్రామాల్లో చెత్తాచెదారాన్ని తొలగించేందుకు ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి పంచాయతీలకు పంపించిన స్వచ్ఛభారత్ రిక్షాలు చెత్త కుప్పల్లో దర్శనమిస్తున్నాయి. సుమారు తొమ్మిదేళ్ల కిందట అప్పటి టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్కో రిక్షాను రూ.10వేలతో కొనుగోలు చేసి పంచాయతీలకు అప్పగించింది. గ్రామ జనాభా ఆధారంగా ఒక్కో గ్రామానికి మూడు నుంచి ఎనిమిది వరకు రిక్షాలు అందజేశారు. పంచాయతీల్లో చెత్తాచెదారాన్ని ఎత్తి పడేసేందుకు కొంతకాలం వాటిని బాగానే ఉపయోగించారు. పంచాయతీలకు ట్రాక్టర్లు అందుబాటులోకి రావడంతో చెత్త సేకరించేందుకు ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. దీంతో చెత్త సేకరణ కోసం కొనుగోలు చేసిన రిక్షాలను మూలన పడేశారు. పంచాయతీ కార్యాలయాల ఆవరణలో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛభారత్ రిక్షాలను పడేశారు. అప్పటి నుంచి వాటిని ఉపయోగించకుండా వదిలేయడంతో తుప్పు పట్టాయి. పలు గ్రామాల్లో రిక్షాల విడిభాగాలను దొంగలు ఎత్తుకెళ్లి పాత ఇనుము దుకాణాల్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామాల ప్రత్యేక అధికారులు స్పందించి తుప్పు పట్టిన రిక్షాలను అమ్మి.. వచ్చిన నగదును పంచాయతీ ఖాతాలో జమచేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

నల్లగొండ రూరల్: గోల్కొండ కోటను రాజధానిగా చేసుకుని బహుజన రాజ్యాన్ని స్థాపించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం కతాల్‌గూడెంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఢిల్లీ సుల్తాన్‌లను తరిమికొట్టి పాపన్నగౌడ్ బహుజనులకు అండగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితో బహుజన రాజ్యం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ సత్తయ్య, మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, యాదయ్య, సంతు, ప్రదీప్, అనిల్, పరమేష్, జనార్దన్‌గౌడ్, నరేష్‌గౌడ్, విజయ్‌కుమార్, రాజు, రాజేష్ పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్: పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు



నకిరేకల్: పాపన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న గౌడ సంఘం నాయకులు

నకిరేకల్‌లో..

నకిరేకల్ : పట్టణంలోని గౌడ సంఘం భవనంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రౌతు వీరబ్రహ్మం, భూపతి వెంకటనారాయణ, చనగాని రవిగౌడ్, కొండ యాదగిరి, మాదగోని వెంకన్నగౌడ్, చౌగోని వెంకన్న, చౌగోని లక్ష్మీనారాయణ, చనగాని లింగయ్య, సమ్మెట నగేష్, గిరి, దోరెపల్లి నాగరాజు, చౌగోని శివగౌడ్, గోపగాని నాగరాజు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి, గుండ్రాంపల్లి, ఉరుమడ్ల, నేరడ గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఆదివారం గౌడ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పొట్లపల్లి రవి, కొండిన్య యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె ప్రభాకర్‌గౌడ్, పొట్లపల్లి శ్రీధర్, నాగేష్, బొడిగె సాయి, కోయగూర నర్సింహ, బొడిగె అంజయ్య, బత్తుల నర్సింహ, చెరుకు రామలింగం, బొడిగె లక్ష్మయ్య, బొడిగె సైదులు పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు : మున్సిపల్ కేంద్రంలో బీజేపీ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, బొబ్బిలి శివ, చిలుకూరి అశోక్, రావిరాల శ్రీను, చిట్టిప్రోలు వెంకటేశం, సోమ శంకర్, పేర్ల గణేశ్, వెంకన్న, మహేష్, సరికొండ రమేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో గౌడ కులస్తులు ఘనంగా జరుపుకున్నారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ లింగోటంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి గౌడ కులస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుల్లెంల అచ్చాలు, కొప్పు బాలకృష్ణ, వడ్డెగోని నర్సింహ, జేరిపోతుల భారత్, బోయపల్లి శ్రీనివాస్, పుల్లెంల లింగయ్య, మహేష్, శ్రీనివాస్, శివ, కొప్పు శ్రవణ్, వడ్డేగోని రామలింగయ్య, శివశంకర్, రాము, పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో..

మునుగోడు: సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్, మాదగోని నరేందర్‌గౌడ్, మైనార్టీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు ఎండీ మాజీద్, క్రాంతికుమార్, రాము, శంకర్, అనిల్, మహేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల నాయకులు పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మునుగోడులో..



చండూరు : బీజేపీ ఆధ్వర్యంలో..



చిట్యాల: పెద్దకాపర్తిలో..

జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం



భజరంగ్ ప్రసాద్‌ను సన్మానిస్తున్న యోగా గురూజీ వెంకటేశ్వర్లు, తదితరులు

నల్లగొండ టూటౌన్: ఫొటోగ్రఫీలో జాతీయ అవార్డులు గెలుపొందిన సాక్షి సీనియర్ ఫొటో జర్నలిస్టు కంది భజరంగ్ ప్రసాద్‌ను ఆదివారం నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో సత్యసాయి ధ్యాన మండలి నిత్య యోగా సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యోగా గురూజీ రాపోలు వెంకటేశ్వర్లు, యోగా సాధకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్, సింగం ప్రవీణ్, శిరీష్, ఆలంపల్లి శేఖర్, చొక్కారపు వెంకన్న, దార వెంకట్, వనమా శ్రవణ్, చిలుముల నరేందర్, షరీఫ్, శ్రీదేవి, అనిత, లింగారెడ్డి, భారతి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన మాదగోని నాగయ్యకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ ఆదివారం వల్లాల గ్రామంలో అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పెరుమాండ్ల నరేశ్, గుండ్లపల్లి శంకర్, నాగరాజు, నరిగె ఆంజనేయులు, కట్టగూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాల వేడుకలు



నార్కట్‌పల్లి : బోనాల వేడుకల్లో పాల్గొన్న మహిళలు

కట్టంగూర్ : మండలంలోని పరడ గ్రామంలో ఆదివారం కాటమయ్య బోనాల పండగను గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని కంఠమహేశ్వరస్వామి ఆలయంలో మహిళలు బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో యాదవ కులస్తులు ఆదివారం పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని ప్రదర్శనగా ఆలయం వద్దకు చేరుకున్నారు. మహిళలు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యాన్ని, పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. భక్తులు అమ్మవారికి మూగజీవాలను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

ముత్యాలమ్మ గుడికి విరాళం



ఆలయ కమిటీ సభ్యులతో రవితేజ

నల్లగొండ: మున్సిపాలిటీ కేంద్రంలోని 39వ వార్డు గాంధీనగర్‌లో ముత్యాలమ్మ ఆలయానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువనేత పల్లా రవితేజ రూ.25,116 విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

రహదారులు అధ్వానం

ఇటీవల కురిసిన వర్షాలతో ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలోని రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రధానంగా నకిరేకల్ పట్టణంలోని మార్కెట్ రోడ్డు, నెల్లిబండ కడపర్తి వైపునకు వెళ్లే రోడ్డు ధ్వంసమై గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్ల నుంచి శాలిగౌరారం, అర్వపల్లి, మోత్కూర్, నార్కట్‌పల్లి మండలాల వైపు వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో ధ్వంసమై గుంతల్లో వర్షపు నీరు నిలుస్తోంది. గుంతల రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు.

– నకిరేకల్



నకిరేకల్ మార్కెట్ వద్ద గుంతల్లో నిలిచిన వర్షపు నీరు



శాలిగౌరారం వెళ్లే దారి ఇలా..



గుంతలమయంగా నెల్లిబండ రోడ్డు



బురదమయంగా కడపర్తి రోడ్డు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శాలిగౌరారం: ఆకారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



శాలిగౌరారం: గురుజాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

శాలిగౌరారం: మండలంలోని ఆకారం జెడ్పీ ఉన్నత పాఠశాల 2009–10 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు, గురుజాల జెడ్పీ ఉన్నత పాఠశాల 1995–96 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆయా పాఠశాల్లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆకారంలో నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు అంజయ్య, సత్తయ్య, యాదగిరి, రమేశ్, బృహంమహర్షి, శ్యామ్, ప్రతాప్, సునిత, నరహరి, నాగయ్య, లక్ష్మీనారాయణలను, గురుజాలలో నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు చంద్రమౌళి, సాంబయ్య, వెంకన్న, రాంరెడ్డి, రామ్మూర్తి, ఎం.వెంకన్నలను పూర్వవిద్యార్థులు పూలమాలలు, శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్ : మండలంలోని అయిటిపాముల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996–97 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరపుకున్నారు. తమకు చదువు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులకు శాలువా కప్పి మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు రూ.1.50 లక్షలతో తమ జ్ఞాపకార్థం పాఠశాలలో కళావేదిక నిర్మించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుత్తా దామోదర్‌రెడ్డి, మిట్ట లక్ష్మారెడ్డి, సాంబయ్య, రామచంద్రారెడ్డి, జంగిడి యాదయ్య, పూర్వ విద్యార్థులు ఇటికల సురేందర్, మేడి రామలింగయ్య, బొజ్జ సైదులు, కర్నాటి నవీన్‌కుమార్, పెద్ది రమేష్, మందడి శ్రావణ్, బోగరి నాగరాజు, దామోదర్, రాంబాబు, ఫాతిమా, రాజ్యలక్ష్మి, సాయిలక్ష్మి, మోహన్, రవి, సూరిబాబు, సైదులు, లింగయ్య, విష్ణు, విజయ్, నాగేశ్వర్‌రావు ఉన్నారు.



కట్టంగూర్ : అయిటిపాముల ఉన్నత పాఠశాలలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు